సాయినగర్‌కాలనీలో నిర్వహించిన బి.ధర్మభిక్షం వర్ధంతి కార్యక్రమానికి హాజరై నివాళులర్పిస్తున్న సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు కె.చందు తదితరులు

ధర్మభిక్షం పోరాట స్ఫూర్తిని కొనసాగించాలి

మన్సూరాబాద్, మార్చి 26: తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు, మాజీ ఎంపీ బి.ధర్మభిక్షం వర్ధంతి కార్యక్రమాన్ని మంగళవారం నాగోల్ డివిజన్ పరిధి సాయి నగర్‌కాలనీలో నిర్వహించారు. సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు కె.చందు హాజరై బి.ధర్మభిక్షం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా చందు మాట్లాడుతూ.. మాజీ ఎంపీ ధర్మభిక్షం విద్యార్థి దశ నుంచే రాజకీయాల్లో చురుకుగా పాల్గొంటూ అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడ్డారని తెలిపారు. నిజాం, రజాకారులకు వ్యతిరేకంగా ప్రజలకు ఐక్యం చేసి తిరుగుబాటు చేశారన్నారు. మూడు సార్లు ఎమ్మెల్యేగా, రెండు సార్లు ఎంపీగా గెలిచి పీడిత ప్రజల గొంతుకను చట్టసభల్లో వినిపించారని తెలిపారు. కల్లుగీత కుటుంబంలో జన్మించిన ధర్మభిక్షం గీత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఎనలేని కృషి చేశారని తెలిపారు. ధర్మభిక్షం చేసిన కృషి వలనే ప్రమాదవశాత్తు చెట్టుపై నుంచి పడిన గీత కార్మికులకు ఎక్స్‌గ్రేషియా అమల్లోకి వచ్చిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సహేదాబేగం, ఆరెకంటి రాములు, శ్రీనివాస్, రాజేశ్, కొమ్ము రాములు, ప్రమీల, నాగేటి పద్మ, స్రవంతి, నాగమణి, స్వప్న, అరుణ, పల్లవి, సంపత్, జ్యోతి, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

ధర్మభిక్షం అలుపెరుగని పోరాటం..

ఆర్కేపురం, మార్చి 26 : బొమ్మగాని ధర్మభిక్షం కార్మిక, కర్షక, విద్యార్థి, గౌడకులస్తుల సమస్యల పరిష్కారానికి అలుపెరుగని పోరాటాలు చేశారని ప్రజాసమస్యల పరిష్కార సమితి రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.గోపాల్ తెలిపారు. మంగళవారం సరూర్‌నగర్ డివిజన్ భగత్‌సింగ్‌నగర్‌లో ఫేజ్-1లో ప్రజాసమస్యల పరిష్కార సమితి ఆధ్వర్యంలో ధర్మభిక్షం వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్మభిక్షం చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మహబూబ్, రేకల శ్రావణ్ కుమార్, రేకల సంపత్ కుమార్, మహ్మద్ జాయిద్, ప్రీ ప్రసాద్, రంజిత్, నాగమ్మ, పూలమ్మ, కళావతి తదితరులు ఉన్నారు.

ఆర్కేపురంలో..

కామ్రేడ్ ధర్మభిక్షం పోరాట స్ఫూర్తితో ఎన్టీఆర్‌నగర్ వాసులకు పట్టాలు ఇచ్చేంతవరకు పోరాటం చేస్తామని వర్కర్స్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాయబండి పాండురంగచారి అన్నారు. మంగళవారం ఆర్కేపురం డివిజన్ కన్వీనర్ మహ్మద్ ఇస్మాయిల్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్‌నగర్‌లో ధర్మభిక్షం వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మురళి, బర్రె ఇస్తారి, విజయలక్ష్మి, పురుషోత్తంచారి, మట్టోజు స్వామి తదితరులు పాల్గొన్నారు.

ధర్మభిక్షం చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పిస్తున్న ప్రజాసమస్యల పరిష్కార సమితి రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.గోపాల్

ఎన్టీఆర్‌నగర్ చౌరస్తాలో ధర్మభిక్షం చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులర్పిస్తున్న పాండురంగచారి, తదితరులు

నీటిని పొదుపు చేయాలి

ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న ప్రతినిధులు

వనస్థలిపురం, మార్చి 26: జీవకోటికి ప్రాణాధారమైన నీటిని పొదుపుగా వాడుకోవాలని జలమండలి డీజీఎం రాజగోపాల్ అన్నారు. సీడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో జలమండలి సహకారంతో ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వేసవిలో నీటి ఎద్దడి రాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. అందుకు ప్రజల నుంచి సహకారం ఉండాలని కోరారు. నీటిని పొదుపు చేయడం ద్వారా ఇబ్బందులను అరికట్టవచ్చన్నారు. అవకాశమున్నచోట ఇంకుడు గుంతలు నిర్మించాలన్నారు. పాత ఇంకుడు గుంతలను పునరుద్ధరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీడ్ సంస్థ డైరెక్టర్ నాగబ్రహ్మచారి, నారాయణ స్కూల్ ప్రిన్సిపాల్ రాజ్యలక్ష్మి, జలమండలి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి పొదుపు అందరి బాధ్యత

సైదాబాద్, మార్చి 26: ప్రపంచ నీటి దినోత్సవ వారోత్సవాలను పురస్కరించుకొని మంగళవారం సైదాబాద్ హౌజింగ్ బోర్డు కాలనీలో జలమండలి, స్పీడ్ స్వచ్ఛంద సేవా సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ప్రపంచ నీటి దినోత్సవ వారోత్సవాల అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జలమండలి జీఎం ఖదీర్ మొయినుద్దీన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తాగునీటిని పొదుపుగా వాడుకోవటం ద్వారా భవిష్యత్ అవసరాలను తీర్చటానికి ఉపయోగం పడుతుందన్నారు. కాలనీలో తాగునీరు వృథా కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, తాగునీరు రోడ్లపై వదిలిపెట్టే వారిని ఇప్పటికే గుర్తించామని, వారికి నోటీసులు జారీ చేస్తున్నామని, తమ పద్ధతులను మార్చుకోకుంటే జరిమానాలను విధిస్తామని హెచ్చరించారు. ఈ సందర్భంగా స్థానికంగా కాలనీవాసులు ఎదుర్కొంటున్న తాగునీటి ఇబ్బందులను అడిగి తెలుసుకొని వాటి పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో స్పీడ్ స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ నీళ్ల నందీశ్వర్ గౌడ్, ఆస్మాన్‌ఘడ్ జలమండలి డీజీఎం షీలా రాణి, సైదాబాద్ మేనేజర్ శ్రావణ్‌కుమార్, వర్క్ ఇన్‌స్పెక్టర్ మనోహర్, శ్రీనివాస్, కాలనీ సంక్షేమ సంఘం ప్రతినిధులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

హయత్‌నగర్ డిపోలో నీటి సంరక్షణపై ర్యాలీ నిర్వహిస్తున్న సంస్థ ప్రతినిధులు

సైదాబాద్ హౌజింగ్ బోర్డు కాలనీలో జలమండలి, స్పీడ్ స్వచ్ఛంద సేవా సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న ప్రతినిధులు

ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయాలి

హయత్‌నగర్, మార్చి 26: నీటీ సంరక్షణ కోసం ఇంటి ఆవరణంలో ప్రత్యేకంగా ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని ఆర్టీసీ సంస్థ హయత్‌నగర్ డిపో -1 మేనేజర్ విజయ్ సూచించారు. మంగళవారం హయత్‌నగర్ డిపోలో ''సీడ్ స్వచ్ఛంద సంస్థ, హెచ్‌ఏండబ్ల్యూ సహకారం''తో ప్రపంచ జల దినోత్సవం పురస్కరించుకొని నీటి సంరక్షణ, వినియోగంపై ఆర్టీసీ కార్మికులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతిఒక్కరూ ఇళ్లల్లో నీటిని వృథా చేసుకోకుండా ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టాలని కోరారు. ఇంకుడు గుంతల ద్వారా నీటిని సంరక్షణ చేస్తేనే భవిష్యత్ తరాలకు మేలు చేసేన వారమవుతామని వివరించారు. వర్షపాతం తక్కువగా నమోదు కావడంతో నీటికొరతకు అనుకూలంగా మారిందన్నారు. వర్షపునీటిని వడిసి పట్టడంతో పాటు ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని, నీటివృథాను అరికట్టుకోవాలని తెలిపారు. లేనియెడలా బెంగళూరు తరహాలో మంచినీటి కష్టాలు వస్తాయని చెప్పారు. నీటి సంరక్షణతోనే మంచినీటి కష్టాలు తొలుగుతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

ఉదయ్‌నగర్ కాలనీలో బాక్స్ డ్రెయిన్ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

బాక్స్ డ్రెయిన్ పనులు త్వరగా పూర్తి చేయాలి

చంపాపేట, మార్చి 26: ముంపు ప్రాంతాల్లో కొనసాగుతున్న ఎస్ఎన్‌డీపీ బాక్స్ డ్రెయిన్ నిర్మాణ పనులు చివరి దశకు చేరాయని.. త్వరగా పూర్తిచేసి అందుబాటులోకి తీసుకురావాలని కాంట్రాక్టర్లను ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి ఆదేశించారు. మంగళవారం చంపాపేట డివిజన్ పరిధి ఉదయ్‌నగర్ కాలనీతో పాటు పలు కాలనీలవాసులు నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అంతకు ముందు మల్‌రెడ్డి రంగారెడ్డి నగర్, పద్మనగర్, ఉదయ్‌నగర్, సూర్యనగర్ కాలనీలో ఎమ్మెల్యే పర్యటించి కాలనీల వాసులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వర్షాకాలం రాక ముందే పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. కాలనీవాసుల కోరిక మేరకు కాలనీలో పార్కు ఏర్పాటు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ సుంకోజు కృష్ణమాచారి, ఓరుగంటి వెంకటేశంగౌడ్, బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు ముడుపు రాజ్‌కుమార్‌రెడ్డి, మహిళా వింగ్ అధ్యక్షురాలు శాగ రోజారెడ్డి, నాయకులు సదానంద్‌రెడ్డి, యూత్‌వింగ్ డివిజన్ అధ్యక్షుడు గండికోట శ్రీనాద్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా వార్షిక బ్రహ్మోత్సవాలు

ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డికి జ్ఞాపికను అందజేస్తున్న ఆలయ ప్రతినిధులు

ఆర్కేపురం, మార్చి 26 : ప్రసన్నాంజనేయ స్వామి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి అన్నారు. ఆర్కేపురం డివిజన్ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రతినిధులు ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్‌గుప్తా, బీఆర్ఎస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్‌శర్మ, ఆలయ మాజీ చైర్మన్ జగిని రమేశ్ గుప్తా, సరూర్‌నగర్ డివిజన్ మాజీ అధ్యక్షుడు ఇంటూరి అంకిరెడ్డి, పుష్పలతారెడ్డి, రిషి, మహేందర్‌రెడ్డి, మురళీధర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

వైశ్యుల అభివృద్ధి, సంక్షేమానికి కృషి చేస్తాం

తెలంగాణ ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్‌పర్సన్ కాల్వ సుజాతను సన్మానించిన వైశ్య వికాస వేదిక చైర్మన్ కాచం సత్యనారాయణ గుప్త

ఎల్బీనగర్, మార్చి 26: వైశ్యుల సంక్షేమం కోసం కృషి చేస్తామని తెలంగాణ ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్‌పర్సన్ కాల్వ సుజాత అన్నారు. కర్మన్‌ఘాట్‌లో మంగళవారం వైశ్య వికాస వేదిక చైర్మన్ కాచం సత్యనారాయణ ఆధ్వర్యంలో తెలంగాణ ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్‌పర్సన్ కాల్వ సుజాతను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కార్పొరేషన్ ద్వారా పేద ఆర్యవైశ్యుల సంక్షేమానికి, అభివృద్ధికి బాటలు వేస్తామన్నారు. వైశ్య వికాస వేదిక చైర్మన్ కాచం సత్యనారాయణ గుప్త మాట్లాడుతూ.. వైశ్యులకు రాజకీయంగా సరైన ప్రాతినిధ్యం లభించడం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయడం హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కాచం సుష్మా గుప్త, కాల్వ శంకర్, వేదిక ప్రతినిధులు ఎన్. రమేశ్, శ్రీనివాస్, రవి, దయాకర్, కాచం సాయి తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

బడంగ్‌పేట, మార్చి 26: ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ బ్రాహ్మణ పరిషత్ అధ్యక్షుడు గంగు కృష్ణ చైతన్య తెలిపారు. బాలాపూర్‌లోని సామల పాపిరెడ్డి గార్డెన్‌లో నక్షత్ర హాస్పిటల్స్ (సూట్స్ కేర్ నెట్‌వర్క్), తెలంగాణ బ్రాహ్మణ పరిషత్ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. సనాతన వేదాంత జ్ఞాన మహాసభల్లో భాగంగా నాగోల్‌ని క్షత్ర హాస్పిటల్స్ (సూట్స్ కేర్ నెట్‌వర్క్), తెలంగాణ బ్రాహ్మణ పరిషత్ సౌజన్యంతో మోగా మెడికల్ క్యాంప్‌ను నిర్వహించారు. 300 మంది కి వైద్య పరీక్షలు చేశారు. భక్తులుకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. వైద్యులు కృష్ణ తులసీ, శిరీష, వంశీ చంద్ర రాజు, సంప్రత సంప్, పౌజీయా వైద్య సేవలందించారు. ఈ కార్యక్రమంలో మహబూబ్ భాషా, హర్ష, నవ్య, తెలంగాణ బ్రాహ్మణ పరిషత్ శిరీష, రాజేశ్వర శర్మ, సతీశ్ కుమార్, ప్రశాంత్, రంగారావు, పవన్, తదితరులు పాల్గొన్నారు.

నక్షత్ర హాస్పిటల్స్ (సూట్స్ కేర్ నెట్‌వర్క్), తెలంగాణ బ్రాహ్మణ పరిషత్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరంలో వైద్య పరీక్షలు చేస్తున్న వైద్యులు

పోచమ్మ ఆలయం తరలింపునకు సమయం ఇవ్వాలి

లెక్చరర్స్‌కాలనీలో పర్యటిస్తున్న కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి

మన్సూరాబాద్, మార్చి 26: జాతీయ రహదారి విస్తరణ పనుల నిమిత్తం లెక్చరర్స్‌కాలనీలో ఉన్న పోచమ్మ దేవాలయ తరలింపునకు కాలనీవాసులు కొద్ది సమయం ఇవ్వాలని మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి కోరారు. జాతీయ రహదారి విస్తరణ పనుల కోసం లెక్చరర్స్‌కాలనీ రోడ్డుపై ఉన్న పోచమ్మ దేవాలయాన్ని తొలగిస్తున్నారని కాలనీవాసులు ఇచ్చిన సమాచారం మేరకు మంగళవారం అక్కడికి చేరుకున్న సంబంధిత అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా కొప్పుల నర్సింహారెడ్డి మాట్లాడుతూ.. లెక్చరర్స్‌కాలనీకి వచ్చే మార్గాన్ని మూసి దూరంలో యూటర్న్ ఏర్పాటు చేయడం వలన తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నట్లు ప్రజలు తన దృష్టికి తీసుకువచ్చారని ఈ విషయాన్ని ట్రాఫిక్ పోలీసులతో మాట్లాడి సమస్యను పరిష్కరింపజేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, అధికారులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాలు నిలిపేయాలని కలెక్టర్‌కు వినతి

- బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ అనుమతి లేకుండా ఇండ్ల నిర్మాణాలు
- పట్టించుకోని రెవెన్యూ, మున్సిపల్ అధికారులు: కె.శ్రీనివాస్

బడంగ్‌పేట, మార్చి 26: బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నాదర్‌గుల్ రెవెన్యూ పరిధిలోని 27వ డివిజన్ పరిధిలోని సర్వే నంబర్ 71,72,73,78/1 ప్రభుత్వం సీలింగ్ భూమిలో అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయని బీఆర్ఎస్ నాయకుడు కె.శ్రీనివాస్ రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వం సీలింగ్ భూమిగా గుర్తించిన తర్వాత కూడా అడ్డగోలుగా నిర్మాణాలు చేస్తున్నారని ఆరోపించారు. బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్, బాలాపూర్ తాసీల్దార్ మాధవిరెడ్డికి, పలుమార్లు ఫిర్యాదులు చేసినా పట్టించుకోకపోవడంతో రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేయడం జరిగిందన్నారు. ఈ విషయాన్ని బడంగ్‌పేట టౌన్‌ప్లానింగ్ అధికారికి వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు. కొంత మంది కార్పొరేటర్ల అండదండలతో సీలింగ్ భూమిలో రియల్టర్ శివరాంరెడ్డి సీలింగ్ భూమిలో రియల్ఎస్టేట్ ఆఫీసు కట్టడం జరిగిందన్నారు. మూడు నెలల నుంచి అధికారులకు ఫిర్యాదులు చేసినా పట్టించుకోవడం లేదని శ్రీనివాస్ ఆందోళన వ్యక్తం చేశారు. బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ నుంచి అనుమతి లేకుండా రియల్టర్లు కార్యాలయాలు నిర్మాణం చేస్తుంటే అధికారులు చూసి చూడనట్లు వదిలేస్తున్నారన్నారు. ఎవరైనా చిన్న ఇల్లు కట్టుకుంటే అనుమతి లేదని ఆగమేగాల మీద వచ్చి కూల్చివేస్తున్న అధికారులు సీలింగ్ భూమిలో నిర్మాణాలు చేపడుతుంటే ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. రియల్టర్లతో అధికారులు కుమ్మక్కయ్యారని తెలిపారు. పది సార్లు ఫిర్యాదులు చేసినా అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదన్నారు. ఈ విషయాన్ని సీడీఎంఏకు, మున్సిపల్ సెక్రటరీకి ఫిర్యాదు చేస్తామని అన్నారు. అధికారులు చర్యలు తీసుకోకపోతే మరోసారి జిల్లా కలెక్టర్‌ను కలుస్తామన్నారు.

శివంహిల్స్ కాలనీ కార్యవర్గం

మన్సూరాబాద్, మార్చి 26: హయత్‌నగర్ పరిధి శివంహిల్స్‌కాలనీ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా శ్యాంసుందర్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా ముకుందర్‌రెడ్డి, లింగస్వామి, శ్రీనివాస్‌గౌడ్, ప్రధానకార్యదర్శిగా కె.శ్రీనివాస్‌గౌడ్, సంయుక్త కార్యదర్శులుగా మోహన్‌రెడ్డి, సత్యం, సుధాకర్‌రెడ్డి, యాదగిరిచారి, లక్ష్మణ్ నాయక్, కోశాధికారిగా సుధాకర్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు శ్యాంసుందర్‌రెడ్డి మాట్లాడుతూ.. కాలనీలో నెలకొన్న సమస్యలను ఎప్పటికప్పుడు ప్రజాప్రతినిధులు, అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరింపజేసేందుకు కృషి చేస్తానని తెలిపారు.

మూసారాంబాగ్ చౌరస్తానుంచి 5కె రన్ నిర్వహిస్తున్న డీపీఓ, యూసీడీ, ఎస్‌వీఈఈపీ నోడల్ అధికారి జి.యుగేందర్‌రెడ్డి, తదితరులు

అర్హులందరూ ఓటు నమోదు చేసుకోవాలి

మలక్‌పేట, మార్చి 26: ప్రజాస్వామ్యంలో ఓటు ఆయుధం వంటిదని, అర్హులైన ప్రతిఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకొని, ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని డీపీఓ, యూసీడీ, ఎస్‌వీఈఈపీ నోడల్ అధికారి జి.యుగేందర్‌రెడ్డి సూచించారు. మంగళవారం మూసారాంబాగ్ డివిజన్‌లో 5కె రన్‌ను నిర్వహించారు. మూసారాంబాగ్ చౌరస్తానుంచి పారంభమైన ఈ రన్ డివిజన్‌లోని పలు కాలనీల మీదుగా కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 18 ఏండ్లు నిండిన ప్రతిఒక్కరూ ఓటు హక్కును కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఓలు రవి, రామకృష్ణ, అలివేలు, వీఆర్‌పీఎం హర్ష, అఖిల్, టీఎల్ఈఫ్ కార్యదర్శి రాణి, ఎస్ఎచ్‌జీ సభ్యులు, బీఎల్ఓలు తదితరులు పాల్గొన్నారు.

వనస్థలిపురం ఏరియా దవాఖాన సూపరింటెండెంట్ హరిప్రియతో మాట్లాడుతున్న కార్పొరేటర్ లచ్చిరెడ్డి

పేద ప్రజలను ఇబ్బందులు పెడితే సహించం

ఏరియా దవాఖాన సిబ్బందిపై కార్పొరేటర్ లచ్చిరెడ్డి ఆగ్రహం

వనస్థలిపురం, మార్చి 26: వైద్యం కోసం వచ్చే పేద ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తే సహించేది లేదని బీఎన్‌రెడ్డినగర్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి అన్నారు. మంగళవారం వనస్థలిపురం ఏరియా దవాఖానలో అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రసవం కోసం వచ్చిన మహిళలను అకారణంగా నగరంలోని ఇతర ఆస్పత్రులకు పంపుతున్నారన్నారు. ఇబ్రహీంపట్నం నుంచి వచ్చిన జయ అనే మహిళ రెండు రోజుల క్రితం ప్రసవానికి వస్తే నిర్లక్ష్యంగా వవహరించారన్నారు. విధిలేక అప్పు చేసి ప్రైవేటుకు వెళ్లాల్సి వస్తుందన్నారు. కోట్ల రూపాయల ప్రజాధనాన్ని వేతనంగా తీసుకుంటే సేవ చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. సిబ్బంది పనివిధానంపై సూపరింటెండెంట్‌ను నిలదీశారు. జిల్లా వైద్యాధికారి రాజుతో ఫోన్‌లో మాట్లాడి డాక్టర్ మాధవి, నర్స్, సిబ్బందిపై ఫిర్యాదు చేశారు. అకారణంగా ఇతర ఆస్పత్రులకు సిఫార్సు చేస్తున్నవారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విషయాన్ని వైద్యశాఖ మంత్రి దృష్టికి తీసుకువెళ్తామన్నారు.

విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి

సైదాబాద్, మార్చి 26: దళిత మహిళా సంఘం, సేఫ్ ఫౌండేషన్ లెర్నింగ్ సెంటర్లలో చదువుకుంటూ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులకు రోటరీ క్లబ్ అధ్యక్షుడు శామ్యూల్ ఎగ్జామ్స్ ప్యాడ్స్, కంబాక్స్‌లను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా సింగరేణికాలనీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శామ్యూల్ మాట్లాడుతూ.. విద్యార్థులు మంచిగా పరీక్షలు రాసి ఉన్నతస్థాయికి ఎదగాలన్నారు. పదో తరగతి వార్షిక పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు శుభాకాంక్షలు తెలుపుతూ.. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు వేయి రూపాయల చొప్పున బహుమతి ఇస్తామన్నారు. సేఫ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు ప్రొఫెసర్ సుజాత సూరేపల్లి మాట్లాడుతూ.. జీవితంలో ఎదగటానికి చదువే అన్ని విధాలుగా దోహపడుతుందన్నారు. ప్రతి విద్యార్థి మంచి మార్కులను సాధించాలని, చదువుల్లో రాణించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంవీ ఫౌండేషన్ వ్యవస్థాపకులు వెంకట్‌రెడ్డి, రోటరీ క్లబ్ సభ్యులు పార్ల్ అలెక్స్, పావని, శ్రీను, చందర్, అల్మాస్, యాసన్, అనూష, అంజలి తదితరులు పాల్గొన్నారు.

రోటర్లీ క్లబ్ ప్రతినిధులు అందజేసిన ఎగ్జామ్స్ ప్యాడ్స్‌తో విద్యార్థులు

సీఎం రేవంత్‌రెడ్డితో..

చేవెళ్ల పార్లమెంట్ సన్నాహక సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి, మండల కో-ఆర్డినేటర్ అష్జల్‌బేగ్, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు దంతోజు నర్సింహాచారి, నాయకులు బుక్క పాండురంగారెడ్డి, సరికొండ జగన్, ప్రభాకర్, గణేశ్ నాయక్, కార్యకర్తలు. - కందుకూరు, మార్చి 26

విద్యార్థులకు అన్నదానం

ఆర్కేపురం, మార్చి 26 : సరూర్‌నగర్ డివిజన్‌లోని ఆదరణ హోమ్‌లో హోలీ పండుగను పురస్కరించుకొని ఫ్లాట్‌ఫామ్ 65 రెస్టారెంట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి హోలీ ఆడారు. ఈ కార్యక్రమంలో ఫ్లాట్‌ఫామ్ 65 రెస్టారెంట్ ప్రతినిధులు వాల శ్రీనివాస్ రావు, సద్గుణ పాథా తదితరులు ఉన్నారు.

IN THE COURT OF THE HON'BLE IX ADDL. DISTRICT JUDGE RANGA REDDY DISTRICT AT : L.B.NAGAR

O.S.No.353 of 2023

Between :
K.Sanjeeva Reddy & Others ..Plaintiffs
And
K.Mall Reddy & Others ..Defendants
To
D3. M/s. GPR Housing Pvt., Ltd,
Rep by its Manager, Sri G.V.Chowdhary,
S/o. Suryanarayana,
Aged about 62 Years,
Occ:Business, R/o.Plot No.37,
FCI Colony, Vanasthalipuram,
Hyderabad

Take notice that the plaintiffs herein have filed the main suit for partition and separate possession against you and others. The said suit is posted to 10-4-2024 for your appearance and filing Written Statement. Hence you are hereby directed to appear before the court of the Hon'ble IX Addl. District Judge, R.R. District at L.B.Nagar on 10-4-2024 at about 10.30 a.m. by person or through an Advocate failing which the matter will be decided in your absence.

//BY ORDER OF THE HON'BLE COURT//

M/s.S.A.SUBBA RAO, Advocate,
#Plot No.47, Ravindranagar Colony,
Nacharam, Hyderabad-76,
Mobile No.9391114638.
Counsel for the Petitioners